ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 34 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
Total No. of Questions : 34 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 42-L (OS)**
**Code No. : 42-L (OS)**

# ಶಿಕ್ಷಣ – I
# EDUCATION – I
# ಆಧುನಿಕ ಶಿಕ್ಷಣದ ಒಲವುಗಳು
# TRENDS IN MODERN EDUCATION

(తెలుగు భాషాంతర)
(Telugu Versions)

**(ಹಳೆ ಪಠ್ಯವಸ್ತು)**
**(Old Syllabus)**

ದಿನಾಂಕ : 05. 06. 2017 ]

Date : 05. 06. 2017 ]

ಸಮಯ : ಮಧ್ಯಾಹ್ನ 2.00 ರಿಂದ 5.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100
Time : 2.00 P.M. to 5.00 P.M. ] [ Max. Marks : 100

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

## భాగము - A

I. ఈ కిందివాటిలో ఏవేని నాలుగు ప్రశ్నలకు జవాబులు రాయండి. ప్రతి జవాబు 3 పుటలకు మించరాదు. ప్రతి ప్రశ్నకు గల ఉపప్రశ్నలు (a) మరియు (b) లకు తప్పకుండా జవాబు రాయాలి. ప్రతి ప్రశ్నకు పది మార్కులు : 4 × 10 = 40

1. a) అనియత విద్య ( Non-formal education ) యొక్క ఏవేని ఐదు అవశ్యకతలను తెల్పండి. 5

   b) "ఆడపిల్లలందరికి విద్యావకాశాలను తక్షణం కల్పించాలి." ఈ నిర్వచనాన్ని ఏవేని ఐదు కారణాలతో చర్చించండి. 5

2. a) వ్యర్థము మరియు నిలుపుదలలకు కారణాలు రాయండి. 5

   b) విద్యయొక్క సార్వత్రీకరణ సమస్యను అధిగమించుటకు చేపట్టిన చర్యలను వివరించండి. 5

3. a) విద్యా అవకాశాలకు సంబంధించి సమానత్వాన్ని సాధించుటలో ఎదురయ్యేడి సమస్యలను తెల్పండి. 5

b) సమానతను సాధించుటలో ఎదురయ్యేడి సమస్యల పరిష్కారానికి చేపట్టదగు చర్యలు మరియు పరిష్కారాలు వివరించండి. 5

4. a) మానవ సంపన్మూలుగా కుటుంబంయొక్క పాత్ర ఏమిటి ? 5

b) "ఒక దేశపు అభివృద్ధి ఆదేశ మానవ సంపన్మూలాల అభివృద్ధిద్వారా మాత్రమే సాధ్యపడును." ఈ నిర్వచనాన్ని సమర్థించండి. 5

5. a) లింగ సమానతను సాధించుటలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా మీరు తీసుకొనెడి చర్యలను తెల్పండి. 5

b) భారతదేశ సన్నివేశంలో స్త్రీ స్థానమానాన్ని వివరించండి. 5

6. a) అంగవైకల్యంగలవారికి రాష్ట్రప్రభుత్వం అందించెడి సౌలభ్యాలు ఏవి ? 5

b) అంగవైకల్యంగలవారి విద్యకై ప్రభుత్వేతర సంస్థల పాత్ర గురించి చర్చించండి. 5

7. a) పరిసర అధ్యయన విద్యయొక్క గమ్యాలు మరియు లక్ష్యాలు తెల్పండి. 5

b) పరిసర అధ్యయన విద్యయొక్క బోధనా పద్ధతులను సంక్షిప్తంగా వివరించండి. 5

## భాగము - B

II. ఈ కిందివాటిలో ఏవైనా ఏడు ప్రశ్నలకు జవాబులు రాయండి. ప్రతి జవాబు ఒక పుటకన్నా మించరాదు. ప్రతి ప్రశ్నకు ఐదు మార్కులు : $7 \times 5 = 35$

8. దూర విద్యయొక్క వివిధ తంత్రాలేవి ?

9. ప్రాథమిక విద్య సార్వత్రీకరణయొక్క ఏవేని ఐదు అవశ్యకతలను తెల్పండి.

10. మధ్యాహ్న భోజన పథకంయొక్క లక్ష్యాలను స్పష్టంచేయండి.

11. పాఠశాలల భౌతిక వసతులను వృద్ధిపరచడానికి సర్వశిక్షణ అభియాన ద్వారా కల్పించెడి కార్యక్రమాలేవి ?

12. 1985 ಯొక్క ಕರ್ನಾಟಕ ವಿದ್ಯಾಚಟ್ಟಂಲో ఏ అంశాలను గురించి విశ్లేషించడమైనది.

13. బాలకార్మికతకు కారణాలను వివరించండి.

14. సమన్వయ విద్యయొక్క ఏవేని ఐదు ప్రయోజనాలను రాయండి.

15. అభ్యసనలో కంప్యూటర్ వాడకం వల్ల గల లాభాలేమిటి ?

16. ఉత్తమ సంవహనంయొక్క సూత్రాలను వివరించండి.

17. ఎకో-క్లబ్‌యొక్క అర్థం మరియు ప్రాముఖ్యతను వివరించండి.

## భాగము - C

III. ఈ కిందివాటిలో ఏవెనా ఐదు ప్రశ్నలకు జవాబులు రాయండి. ప్రతి జవాబు ½ పుటకు మించరాదు. ప్రతి ప్రశ్నకు మూడు మార్కులు : 5 × 3 = 15

18. 'చిణ్ణర అంగళ' అనగానేమి ? దాని ప్రాముఖ్యతను తెల్పండి.

19. 'నల్లబల్ల కార్యాచరణ'యొక్క లక్ష్యాలను రాయండి.

20. 'విలేజ్ మ్యాపింగ్' అనగానేమి ? విలేజ్ మ్యాపింగ్‌యొక్క ఏవేని రెండు ఉపయోగాలను పట్టీచేయండి.

21. కుటుంబ గాత్రము మరియు కుటుంబ సంక్షేమం మధ్యగల సంబంధాన్ని స్పష్టంచేయండి.

22. 'బాధ్యతాయుత పోషకతత్వం' భావనను వివరించండి.

23. 'కంప్యూటర్ సాక్షరత' అనగానేమి ? వివరించండి.

24. వ్యర్థాలనుండి కంపోస్ట్ ఎరువుల తయారీలో ఉపయోగించదగు రెండు వస్తువులను పేర్కొనండి. ఈ ప్రక్రియను వివరించండి.

## భాగము - D

IV. ఈ కింది ప్రశ్నలన్నింటిని ఒకటి రెండు వాక్యాలతో జవాబు రాయండి. ప్రతి ప్రశ్నకు ఒక్క మార్కు : 10 × 1 = 10

25. భక్తవత్సలం కమిటియొక్క ప్రముఖ సిఫారసు ఏమిటి ?

26. క్రియాత్మక సాక్షరత అనగానేమి ?

27. 'కూలియింద శాలెగె' కార్యక్రమపు ఉద్దేశమేమిటి ?

28. పిల్లల సెన్సస్ (లెక్కింపు) యొక్క ఒక ప్రయోజనమేమిటి ?

29. జనసాంద్రతను నిర్వచించండి.

30. లింగ నిష్పత్తి అనగానేమి ?

31. మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన ఎప్పుడు ఆమోదింపబడింది.

32. శిశు దూషణ అనగానేమి ?

33. CAI — విస్తరించండి.

34. www — విస్తరించండి.